## క్లుప్తంగా

### నేడు విస్మృతోపన్యాసం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 19న మధ్యాహ్నం 3గంటలకు క్యాంపస్‌లోని పరిపాలన భవనం సెనెట్‌హాల్‌లో విస్మృతోపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా కేయూ ఇన్‌చార్జ్ వీసీ వాకాటి కరుణ హాజరవుతారని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ పాల్గొని న్యాక్ అక్రిడిటేషన్ ర్యాంకింగ్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై విస్మృతోపన్యాసం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని రిజిస్ట్రార్ కోరారు.

### మంత్రిని కలిసిన వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు స్వర్ణ



వరంగల్: రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లో వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి, గౌడ్, కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ సింఘ్వీ, పద్మావతిని కలిశారు.

### హమ్ ఖయాల్ పాటల పోటీలు



న్యూశాయంపేట: దేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 78ఏళ్లు అయిన సందర్భంగా హమ్ ఖయాల్ ఏ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌బీనగర్ గోల్డెన్ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం హిందీ పాటల పోటీలు నిర్వహించారు. గాయకుడు అలీంజావీద్ పాటలు పాడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌జియా, ఎస్ఎం.సయీద్, అలీందానిష్, అక్తర్‌హుస్సేన్, ఇక్బాల్ దర్ద్, హబీబ్‌బుద్దీన్, సాబిర్, హుస్సేన్‌పాషా, రియాజ్, నిజాం, అబిద్, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ జిల్లా సభ్యత్వ ప్రముఖ్‌గా ఆర్‌పీ.జయంత్‌లాల్



హన్మకొండ: భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా సభ్యత్వ ప్రముఖ్‌గా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ.జయంత్ లాల్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తెలిపారు. సభ్యత్వ సహ ప్రముఖ్‌లుగా డి.అమర్నాథ్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్‌రావు గౌడ్‌ను నియమించినట్లు ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లాడి తిరుపతి రెడ్డి**



మామునూరు: భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామునూరుకు చెందిన మల్లాడి తిరుపతిరెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

**జిల్లా ఉపాధ్యక్షుడిగా రంజిత్‌కుమార్**



కాశిబుగ్గ: బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నగరంలోని అబ్బనికుంటకు చెందిన కనుకుంట్ల రంజిత్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ఉత్తర్వులో పేర్కొన్నారు.

### నేతాజీకి ఘన నివాళి



హసన్‌పర్తి: నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి కార్యక్రమాన్ని ఒకటో డివిజన్ ముచ్చర్లలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానికులు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రవణ్, కుమార్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ఎలక్ట్రికల్ సభ్యుల సంక్షేమానికి కృషి

ఖిలా వరంగల్: ప్రైవేట్ ఎలక్ట్రికల్ సంఘం సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర అధ్యక్షుడు జడల అంజయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి హామీ ఇచ్చారు. ఈమేరకు వరంగల్ శివనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరిశెట్టి నరసయ్య, సహాయ కార్యదర్శి గడప రాజు, ఉపాధ్యక్షుడు కోరెడ్డి లింగన్న ఆధ్వర్యంలో కొత్తపల్లి అంజయ్య అధ్యక్షతన నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కుంటపల్లి ఉమాశంకర్, ఉపాధ్యక్షుడిగా అచ్చా రవి, జాయింట్ సెక్రటరీగా గుండు కల్యాణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నల్ల రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

# తెలంగాణ ధీరత్వానికి ప్రతీక పాపన్నగౌడ్



కేయూ క్యాంపస్: నివాళులర్పిస్తున్న సంఘం బాధ్యులు



హన్మకొండ: పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు



మడికొండ: రాంపూర్ గ్రామంలో..



హసన్‌పర్తి: నివాళులర్పిస్తున్న నాయకులు



కాజీపేట: సోమిడి గ్రామంలో..

కేయూ క్యాంపస్: తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు కొనియాడారు. పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవాలను కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తాళ్లపెల్లి నరేష్‌గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరెగంటి నాగరాజు, ఆయా సంఘాల బాధ్యులు డాక్టర్ మామిడిశెట్టి నాగరాజు పటేల్, చిలుముల నాగేశ్వర్‌రావు, అన్వర్‌పాషా, అనురామ్, మణికంఠ, మల్లేష్, సుధాకర్, నాగరాజు, కృష్ణగౌడ్, రాజశేఖర్, సందీప్, నరేందర్, ప్రదీప్, సాయి పాల్గొన్నారు.

**బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న**

హన్మకొండ: తెలంగాణ బహుజన వీరుడు, ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీక అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు, నాయకులు రఘు, రామ్మూర్తి, వెంకన్న, మహేష్, సారంగపాణి, సదాంత్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, శరత్, వీరు, ప్రవీణ్ పాల్గొన్నారు.

**రాంపూర్‌లో సర్వాయి పాపన్న జయంతి**

మడికొండ: సర్వాయి పాపన్న జయంతి వేడుకలను రాంపూర్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోడెం రాజేందర్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బండి రంజిత్, సొసైటీ ఉపాధ్యక్షులు బండి రాజుగౌడ్, గడ్డం రవి, రాజుగౌడ్, సొసైటీ కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం కులసంఘం పెద్దలు పాల్గొన్నారు.

**పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలి**

హసన్‌పర్తి: సర్వాయి పాపన్నగౌడ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ముచ్చర్లలో పాపన్నగౌడ్ జయంతి కమిటీ కన్వీనర్ చిర్ర సుమన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అనిల్‌గౌడ్, సతీష్, వెంకటేశ్వర్ రెడ్డి, చిర్ర సత్యం, శ్రావణ్, సుమన్ పాల్గొన్నారు.

## ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



మేదరివాడలో రక్షాబంధన్ వేడుకలు



కాజీపేట: రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

వరంగల్ చౌరస్తా: వరంగల్ 28వ డివిజన్‌లో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను ఆదివారం జరుపుకున్నారు. డివిజన్‌లోని పలువురికి స్థానిక కార్పొరేటర్ గందె కల్పన రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేశారు. వరంగల్ జిల్లాలో ఆర్యవైశ్య మిత్ర బందం ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని మేదరివాడలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నాచెల్లెల అనుబంధానికి రాఖీ ప్రతిక అని అన్నారు. తెలంగాణ మహాసభ కార్యదర్శి వంగెటి అశోక్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, కోశాధికారి దొడ్డ మోహన్‌రావు, అల్లాడి వీరభద్రయ్య, మహిళలు పాల్గొన్నారు.

**రాఖీలకు భలే డిమాండ్**

కాజీపేట / హన్మకొండ కల్చరల్: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీలకు మార్కెట్‌లో భలే డిమాండ్ కనిపిస్తోంది. రాఖీ వేడుకలకు ముందు రోజు నుంచే రాఖీల కొనుగోలుకు మహిళలు ఆసక్తి చూపుతున్నారు. అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టడం కోసం అక్కచెల్లెళ్లు మార్కెట్‌లో విరివిగా వెలిసిన దుకాణాల్లో రాఖీలను కొనుగోలు చేస్తున్నారు. దాంతో రోడ్లన్నీ మహిళలతో రద్దీగానే కనిపిస్తున్నాయి. పండుగకు ముందు నుంచే వ్యాపారాలు జోరందుకున్నట్లు వ్యాపారులు తెలిపారు.

## పోచమ్మ తల్లికి మొదటి బోనం

మడికొండ: గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మెట్టుగుట్ట వద్ద ఉన్న పోచమ్మ తల్లి ఆలయంలో ఉదయం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం కార్యనిర్వాహణాధికారి కే.శేషభారతి మొదటి బోనం సమర్పించారు. కార్యక్రమంలో చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు అభిలాష్ శర్మ, విష్ణువర్ధనా చార్యులు, సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు బైరి రాజుగౌడ్, రొడ్డ దయాకర్, దండిగం శ్రీనివాస్, వస్కుల ఉమ, జ్ఞానేశ్వరి, భక్తులు పాల్గొన్నారు.

## 23న బొడ్రాయికి భూమిపూజ



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్

ఖిలా వరంగల్: ఈనెల 23న శాకరాశికుంట కట్టమీద ప్రతిష్ఠించనున్న గ్రామదేవత బొడ్రాయి ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించనున్నట్లు బొడ్రాయి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ముస్కమల్ల సుధాకర్ తెలిపారు. ఈమేరకు అక్టోబర్ 19, 20, 21, 22వ తేదీల్లో ప్రతిష్ఠించనున్న బొడ్రాయి వాల్ పోస్టర్లను ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి వరంగల్ రైల్వేగేట్ శాంతినగర్ శాకరాశికుంట కట్టపై ఆదివారం ఆవిష్కరించారు. ఈనెల 23న నిర్వహించనున్న బొడ్రాయి భూమిపూజకు భక్తులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు పులిశేరి నరేందర్, గాదె మధుసూదన్, మందా సతీష్, ముష్కమల్ల దేవేందర్, పొవుడాల కృష్ణమూర్తి, మొయినొద్దీన్, తాడం కుమార్, కమటం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కోటకు చేరిన హెలికాప్టర్



హెలికాప్టర్ వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ఖిలా వరంగల్: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం వరంగల్, హనుమకొండ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి 9.40 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి పరకాల పట్టణానికి 10.40 గంటలకు చేరుకున్నారు. పరకాల పట్టణంలో మంత్రిని దించేసి అక్కడి నుంచి నేరుగా హెలికాప్టర్ 11.20 గంటలకు ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో చేరుకుంది. ఈ క్రమంలో స్థానికులు దాన్ని ఆసక్తిగా తిలకించారు. హెలిపాడ్ వద్ద మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ఆధ్వర్యంలో, పరకాల ఏసీపీ కిశోర్ పర్యవేక్షణలో ఉదయం 11.20 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే 'దొంతి' జన్మదిన వేడుకలు



గజమాలతో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

హన్మకొండ చౌరస్తా: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను హనుమకొండ సర్క్యూట్‌హౌస్ రోడ్డులోని ఆయన నివాసంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రేన్‌తో తీసుకొచ్చిన భారీ గజమాలతో ఎమ్మెల్యే మాధవరెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, గొట్టిముక్కుల రమాకాంతరెడ్డి, జంగాలపల్లి సమ్మయ్య, సీపీ తిప్పర్తి రాఘవరెడ్డి, పోతరాజు రవి, అశోక్‌రెడ్డి, నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మాధవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### ఉత్సాహంగా 5కే రన్

హన్మకొండ చౌరస్తా: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని పట్టుదలతో ముందుకెళ్లాలని ఏసీపీ దేవేందర్‌రెడ్డి సూచించారు. హనుమకొండ బస్టాండ్ సమీపంలోని హెల్త్ ప్లస్ ఆస్పత్రి మూడో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయ టాకీస్ వద్ద ప్రారంభమైన రన్ బాలసముద్రం, నక్కలగుట్ట, అంబేడ్కర్ విగ్రహం, పోలీస్ హెడ్‌క్వార్టర్స్, హనుమకొండ చౌరస్తా మీదుగా తిరిగి ఆస్పత్రి వరకు కొనసాగింది. అనంతరం 5కే రన్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వైద్యురాలి హత్య హేయమైన చర్య

వరంగల్ చౌరస్తా: కోల్‌కతాలోని వైద్యురాలిపై అత్యాచారం, ఆపై హత్య హేయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని నగర మేయర్ గుండు సుధారాణి కోరారు. ఇది సభ్యసమాజం తలదించుకునే సంఘటన అని, దేశమంతా బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని మేయర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**ఎస్ఐఓ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**



పోచమ్మమైదాన్‌లో కొవ్వొత్తుల ర్యాలీ తీస్తున్న ఎస్ఐఓ నాయకులు

వరంగల్: కోల్‌కతాలో ఓ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనకు నిరసనగా స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) ఆధ్వర్యంలో మండిబజార్ నుంచి పోచమ్మ మైదాన్ సర్కిల్ వరకు ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఓ సిటీ అధ్యక్షుడు ఫహీముద్దీన్ మాట్లాడుతూ ఈ ఘటనకు పాల్పడిన దోషులను వెంటనే బహిరంగంగా ఉరితీయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను రూపొందించి కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**దుండగులను కఠినంగా శిక్షించాలి**



కాశిబుగ్గ జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

కాశిబుగ్గ: కోల్‌కతాలో పీజీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ డిమాండ్ చేశారు. ఈమేరకు కాశిబుగ్గ జంక్షన్‌లో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ దేశంలో ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వక్కల కుమార్, కొమ్ముల భిక్షపతి, చింత జోసెఫ్, ప్రేమ్‌సాగర్, యాకోబ్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

**మడికొండలో కొవ్వొత్తులతో నివాళి**



మడికొండ: నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు, కాలనీవాసులు

మడికొండ: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మడికొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాలనీవాసులు కొవ్వొత్తులతో ఆదివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, తాడూరి మోహన్, జవ్వాజి కిషన్, మాజీ ఎంపీపీ అంకేశ్వరపు కుమార్, బందెల వీరన్న, రాజకుమార్, జానపట్ల సాయి రాణి, మంజుల, విమల, మూల వీరస్వామి, ప్రశాంత్ పాల్గొన్నారు.

### అటెన్షన్ ప్లీజ్

## వ్యాపార కూడలిలో మురుగు



ఉమ్మడి వరంగల్ జిల్లాకు వ్యాపార, వాణిజ్య కేంద్రమైన పాత బీటు బజారు జంక్షన్ దుర్గంధ భరితంగా మారింది. నిత్యం భారీ, మధ్య తరహా, ద్విచక్ర వాహనాలతోపాటు పాదచారులు నడిచే ఈ రహదారిపై మురుగు నిరంతరం ప్రవహిస్తోంది. రోజూ వందల కోట్ల రూపాయల వ్యాపారం జరిగే ఈ ప్రాంతంలో రహదారి అధ్వానంగా తయారైంది. - వరంగల్ చౌరస్తా

ప్రశ్నించాల్సిన అధికారి పేరు : రాజయ్య, బల్దియా ఇన్‌చార్జ్ ఎస్ఈ
ఫోన్‌నంబర్ : 97019 99598

## స్త్రీనిధి ఆర్ఎం సైదిరెడ్డికి అభినందనలు



సైదిరెడ్డిని సన్మానిస్తున్న డీఆర్‌డీఓ పీడీ కౌసల్యాదేవి, ఉద్యోగులు

వరంగల్: మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలు ఇప్పించి, రికవరీలో ప్రతిభను కనబరిచి జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషిచేసి ఇటీవల హైదరాబాదులో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకున్న ఆర్ఎం సైదిరెడ్డిని డీఆర్‌డీఓ పీడీ కౌసల్యాదేవి, ఉద్యోగులు అభినందించారు. హనుమకొండలోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో సెర్ప్ ఏపీఎంలు, సీసీలకు మహిళా శక్తి కార్యక్రమాలపై ఆదివారం జరిగిన సమీక్షా సమావేశంలో సైదిరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ సైదిరెడ్డి రాష్ట్రస్థాయిలో అవార్డు పొందడం జిల్లాకే గర్వకారణమని ప్రశంసించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ రేణుకదేవి, డీపీఎంలు మునిగాల దయాకర్, సరిత, భవాని, అనిత, ఏపీఎంలు ధర్మేందర్, సుధాకర్, ప్రేమ్‌రాజ్, వేణుగోపాల్, సెర్ప్ ఉద్యోగ సంఘాల నాయకులు సురేష్, కుమార్, గోలి కొమురయ్య, అశోక్, వివిధ మండలాల ఏపీఎంలు, సీసీలు, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.